ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేటరూరల్, మే 2: బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం ఆయన ఉప్పునుంతల మండలం లత్తీపూర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ శివారులో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. నడింపల్లిలో విద్యాభ్యాసం చేసిన ప్రవీణ్‌కుమార్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని ఆయనను ఆదరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అజయ్‌కుమార్ , రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

అచ్చంపేట టౌన్, మే 2 : సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని 11వ వార్డులో ఎంపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని.. ఓటు వేసేముందు ప్రజలు జాగ్రత్తగా ఆలోచించుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, కౌన్సిలర్ రమేశ్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మే 2 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు యాదగిరి, మండల నాయకుడు రాజు అన్నారు. గురువారం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమమార్‌కు మద్దతుగా వెల్దండలో జోరుగా ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. తిమ్మినోనిపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు రాజు ఇంటింటి ప్రచారం చేశారు. పేదల బాగోగులు తెలిసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకుడు మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



అచ్చంపేటటౌన్ : 11వ వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

కాంగ్రెస్‌కు ఓటేస్తే వృథా

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మురుగన్

వంగూరు, మే 2 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందని కేంద్ర సమాచార, మత్స్య శాఖ మంత్రి మురుగన్ అన్నారు. వంగూరు మండల కేంద్రంలో గురువారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ రాములుతో కలిసి కేంద్ర మంత్రి మురుగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తూ ఢిల్లీకి పంపుతుందన్నారు. అనంతరం ఎంపీ రాములు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బీజేపీని గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉప్పునుంతల ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అచ్చంపేటరూరల్, మే 2 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునూంతల మండలం లత్తీపూర్, ఫిరాట్పానిపల్లి వెల్టూరు, అయ్యవారిపల్లి, ఈరట్పానిపల్లి రాయిచెడ్ గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏఐసీసీ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని ఐదు న్యాయఅంశాలు, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. అంతకు మందు ఎమ్మెల్యే వంశీకృష్ణ మండలంలోని తాడూరు, తిప్పాపూర్, కొరటికల్ న్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస తప్పదు

- బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

కోడేరు : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భరత్‌ప్రసాద్

కోడేరు/పెద్దకొత్తపల్లి, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మరోసారి మోసపోతారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజలకు సూచించారు. గురువారం ఆయన మండలంలోని బావాయిపల్లి తీగలపల్లి, జనుంపల్లి, కోడేరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నేటికీ అమలు చేయకుండా రాహుల్ గాంధీ ప్రధాని అయితే మరో ఐదు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మరో సారి మోసం చేసేందుకు కళ్లబొల్లి మాటలు చెబుతోందని ప్రజలు గమనించి ఓట్లు వేయాలని కోరారు. అలాగే పెద్దకొత్తపల్లి మండలంలోని చంద్రకల్, ముష్టిపల్లి, మరికల్, పెద్దకారుపాముల, దేవునితిర్మలాపూర్ గ్రామాల్లో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ఈ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మండల అధ్యక్షుడు పుల్లయ్య, నాయకులు బాలపీరు, శేఖర్, రవీందర్‌రావు, కడ్తాల కృష్ణయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మండల అధ్యక్షుడు బీమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

ప్రచారం చేస్తున్న చేస్తున్న నాయకులు

తిమ్మాజిపేట, మే 2 : ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ హయాంలో పదేండ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎంపీ రాములు, బీజేపీ రాష్ట్ర నాయకులు పొగులేటి సుధాకర్‌రెడ్డి, దిలీ పాచారి అన్నారు. గురువారం మండలంలోని అవంచ, పోతిరెడ్డిపల్లి, గొరిట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. నరేంద్రమోదీ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, యశ్వంత్, ప్రవీణ్, బాల్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నారాయణచారి, తిరుపత య్య, వేణు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే జలకళ

- కాంగ్రెస్ వస్తూనే కరువును తెచ్చింది..
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ఉపాధి కూలీతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ రూరల్, మే 2 : కేసీఆర్ హయాంలో చెరువులన్నీ కళకళలాడాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తూనే కరువును తెచ్చిందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం కొల్లాపూర్ మండలం నార్లాపూర్‌లో ఉపాధి కూలీలు చేస్తున్న చెరువు పూడికతీత పనులను పరిశీలించి వారితో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం నార్లాపూర్ గ్రామ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని.. రైతు బీమా, రైతుబంధు, తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తే.. భయపడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సంఘం ద్వారా కేసీఆర్ ప్రచారాన్ని ఆపాయని విమర్శించారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా ఉంటారన్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరగా.. వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యను పరిష్కరించాలని.. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామచంద్రయాదవ్, వెంకటస్వామి, చిన్నా తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ

- ఎన్నికల పరిశీలకుడు రుచేశ్ జైవన్సీ, రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాలను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి

నాగర్‌కర్నూల్, మే 2: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం) ఫస్ట్‌లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) పారదర్శకంగా కొనసాగుతున్నదని ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్సీ, రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం వారు ఈవీఎంల ఫస్ట్‌లెవెల్ చెకింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీ ఎం, వీవీప్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పనితీరును ఈసీఐఎల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 19 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున ఎన్నికల నిర్వహణకు, రెండు అదనపు ఈవీఎంలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. జిల్లాకు అదనంగా బ్యాలెట్ యూనిట్స్ 1300 వచ్చాయని, వాటికి మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండురోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి చేశామన్నారు. ఎఫ్ఎల్‌సీ ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థినిని అభినందించిన కలెక్టర్

లింగాల, మే 2: ఇటీవల విడుదలైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కస్తూర్బాగాంధీ బాలికల కళాశాలలో జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థిని బాషమోని సింధును బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అభినందించి సత్కరించినట్లు ప్రిన్సిపాల్ శారద గురువారం ప్రకటనలో తెలిపారు.

అలాగే విద్యార్థిని సింధును అధ్యాపక బృందం, సామాజిక కార్యకర్త శ్రావణ్‌కుమార్ తదితరులు అభినందిచినట్లు తెలిపారు.

సమస్యాత్మక గ్రామాల పరిశీలన

తిమ్మాజిపేట, మే 2 : మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గురువారం నాగర్‌కరూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, సీఐ కనకయ్యగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఆవంచ, నేరళ్లపల్లి, బావాజిపల్లి, పోతిరెడ్డిపల్లి, గొరిట గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతల సమస్యలు ఉన్నాయా, గతంలో ఎన్నికల సందర్భంగా ఏమైనా ఘటనలు చోటు చేసుకున్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వారి వెంట ఎస్సై నరేందర్‌రెడ్డి ఉన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

వెల్దండ, మే 2: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై రవి తెలిపారు. గురువారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి బాధితులకు ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి చెంది ఇద్దరు సెల్‌ఫోన్లు పోయినట్లు ఫిర్యాదు చేయగా వాటి నెంబర్లును ట్రేస్ చేసి స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, సిబ్బంది సందీప్, అమర్‌సింగ్ ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కల్వకుర్తి, మే 2 : ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం కల్వకుర్తి పట్టణం లో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీతో పాటు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఓటు భారత పౌరుని హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో బోల్తా : ఒకరి మృతి

కల్వకుర్తి రూరల్, మే 2: కల్వకుర్తి పట్టణ సమీపంలోని కైలాసంగుట్ట సమీపంలో గురువారం ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బాలస్వామి(50) కల్వకుర్తికి వచ్చి ఆటోలో తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా కైలాసంగుట్ట సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడింది. దీంతో బాలస్వామి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

నేటి నుంచి హోం ఓటింగ్

కల్వకుర్తిరూరల్, మే 2 : ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు, ఫామ్ –12డీ దరఖాస్తుదారులు 88 మంది ఈనెల 3, 4వ తేదీల్లో హోం ఓటింగ్ ద్వారా అధికారుల సమక్షంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్వకుర్తి ఏఆర్‌వో శ్రీను గురువారం తెలిపారు. హోం ఓటింగ్‌ను వినియోగించుకునే వారు శుక్రవారం అందుబాటులో లేకపోతే శనివారం సాయంత్రం 5 గంటలలోపు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. లేనిచో వారికి 13న పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉండదని తెలిపారు. అదేవిధంగా 3 నుంచి 8వ తేదీ వరకు కల్వకుర్తి పట్టణంలోని ఎం పీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేం ద్రంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయొచ్చని పేర్కొన్నారు.

సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

అమ్రాబాద్, మే 2: ఖాతాదారులు సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని మన్ననూర్ ఎస్‌బీఐ మేనేజర్ శౌర్య అన్నారు. మండలంలోని మన్ననూర్‌లో ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ సేవా కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని, రిజిస్టర్లు సక్రమంగా నమోదు చేయాలని కేంద్రం ని ర్వాహకురాలు సరళకు సూచించారు. గ్రామస్తులు ఖాతాలు, నగదు జమ, విత్‌డ్రా, పాస్‌బుక్ ప్రింటింగ్, ఇన్సూరెన్స్ తదితర సేవల కోసం కస్టమర్ సర్వీస్ సెంటర్‌ను వినియోగించుకోవాలన్నారు.

భార్య గొంతుకోసిన భర్త

నాగర్‌కర్నూల్, మే 2 : మద్యం మత్తులో భార్య గొంతుకోసి భర్త పరారైన ఘటన నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై గోవర్ధన్ కథనం మేరకు వనపట్లకు చెందిన భూషిపాగ రాములు, జ్యోతికి 20 ఏండ్ల కిందట వివాహం జరిగింది. కాగా తాగుడుకు బానిసైన రాములు తరచూ భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో గురువారం కూడా భార్యతో గొడవపడ్డ రాములు మద్యం మత్తులో కత్తిపీటతో ఆమె గొంతుకోసి పరారయ్యాడు. దీంతో జ్యోతి రక్తపు మడుగులో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి ఇద్దరు కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మల్లురవి గెలుపునకు కృషి చేయాలి

వెల్దండ, మే 2 : కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ అన్నారు. గురువారం వెల్దండ మండలం పెద్దాపూర్‌లో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, నాయకులు వెంకటేశ్, పర్వత్‌రెడ్డి, మోతీలాల్‌తో కలిసి ఆయన కాంగ్రెస్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, రాజు, రమేశ్, పాండు, శంకర్‌నాయక్, పుల్లయ్య , శ్రీనుయాదవ్ ఉన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

తిమ్మాజిపేట, మే 2: మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మిదేవి గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11గంటలకు జరిగే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

మామిడి చెట్లు నరికివేత

పెద్దకొత్తపల్లి, మే 2: మండలంలోని బాచారం గ్రామంలో రైతు ఈశ్వరయ్యకు చెందిన ఆరు మామిడి చెట్లను బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నరికివేశారు. దీంతో బాధితుడు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిందితులపై చర్య తీసుకుంటామని ఎస్సై సతీశ్ తెలిపారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నర్సింహ

కోడేరు, మే 2: ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పి.నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని బావాయిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గతం లో ఎన్నడూ లేని విధంగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఎండల తీవ్రతను బట్టి కూలీలు పనులు చేస్తున్న ప్రదేశంలో నీడ, తాగునీటి వసతి తక్షణమే కల్పించాలన్నారు. వడదెబ్బకు గురవుతున్న కూలీలకు వెంటనే అవసరమైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం వ్యవసాయకార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొడేండ్ల బొక్కలయ్య, కార్యదర్శిగా జయమ్మతో పాటు 13 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకుడు ఆదిభాస్కర్ పాల్గొన్నారు.

ఎంపీఎల్ విజేత జిత్తు జాగ్వార్

ట్రోఫీతో జిత్తు జాగ్వార్ జట్టు సభ్యులు

కల్వకుర్తి రూరల్, మే 2 : కల్వకుర్తి మండలం మార్చాలలో నిర్వహించిన మార్చాల ప్రీమియర్ లీగ్ విజేతగా జిత్తు జాగ్వార్‌గా నిలిచారు. గురువారం ఫైనల్ మ్యాచ్ సామ స్ట్రైకర్స్– జిత్తు జాగ్వార్ మధ్య మ్యాచ్ జరగగా 12 ఓవర్లలో సామ స్ట్రైకర్స్ 104 పరుగులు చేసింది. జిత్తు జాగ్వార్ టీం సభ్యులు 106 పరుగులు గెలిచి విజేతలుగా నిలిచారు. మొదటి విజేతగా నిలిచిన జిత్తు జాగ్వార్‌కు ట్రోఫీతోపాటు మాజీ సర్పంచ్ అల్వాల్‌రెడ్డి సమకూర్చిన రూ.60వేలు, ద్వితీయ బహుమతి సామ్‌స్ట్రైకర్స్‌కు ట్రోఫీతో పాటు మర్రి జనార్దన్‌రెడ్డి సమకూర్చిన రూ. 40వేలు, తృతీయ బహుమతి సురేశ్ సూపర్‌కింగ్స్‌కు ట్రోఫీతోపాటుగా తలసాని కృష్ణారెడ్డి సమకూర్చిన రూ.20వేలు అందజేశా రు. కార్యక్రమంలో తిరుపతయ్య ఉన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

నాగర్‌కర్నూల్, మే 2 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాలకు జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ పాలనాధికారి చంద్రశేఖ ర్ క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి సీ తారాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాట్స్), కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించే శిక్షణ శిబిరా ల్లో వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులచే శిక్షణ ఇవ్వనున్న ట్లు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంజే అమరేశ్వర్‌రావు, కృష్ణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు కుమారస్వామి, కుర్మయ్య, రామకృష్ణ, రాణామల్లేశ్, సురేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు తాగునీటి వసతి

పెద్దకొత్తపల్లి, మే 2: మండలంలోని మారెడుమాన్‌దిన్నె గ్రామంలో ఉపాధి కూలీల దాహార్తి తీర్చేందుకు గురువారం డీలర్ దస్తగిరి తాగునీటి క్యాన్లు అందజేశారు. ఉపాధి కూలీలకు మంచినీటి వసతి లేకపోవడంతో స్పందించిన ఆయన వేసవిలో పనులు అయిపోయే వరకు తాగునీరు అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th september,2018 of Hon'ble Supreme Court in WP (Civil) No, 536 of 2011 (Public interest Foundation &Ors. Vs. Union of India &Anr)

Name and Address of Candidate :**MANNE SRINIVAS REDDY, H.NO. 2-89, GURUKUNTA (V),NAWABPET (M), MAHABUBNAGAR DIST. TELANGANA –509340**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **HOUSE OF THE PEOPLE (LOKSABHA), 2024**

Name of Constituency : **11–MAHABUBNAGAR PARLIAMENTARY CONSTITUENCY**

I MANNE SRINIVAS REDDY a Candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents:

SL. No	FIR No.with name and address of Police Station	Case No. With name of the Court	Section of concerned acts/ Codes involved (give no.of the section,e.g section of IPC etc)	Brief description of offence	Whether charged have been farmed (mention Yes or No)	If answer against(e) above is yes, then give, the date on which charges were ramed	Whether any appeal/application for revision has been filed against the proceedings (Mention Yes or No)
1	2	3	4	5	6	7	8
01	NIL	NIL	NIL	NIL	NO	NIL	NO

MANNE SRINIVAS REDDY
Contesting Candidate for
11-Mahabubnagar Parliamentary Constituency

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్